విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా చూడాలి

● జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్

కౌటాల, సెప్టెంబరు 21: విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు దృష్టి సారించాలని జిల్లాసైన్స్ అధికారి కటుకం మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని ముత్తంపేట జిల్లా పరిషత్‌పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు చూడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శ్రీనివాస్, సీఆర్పీ గందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు




గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

చింతలమానేపల్లి, సెప్టెంబరు 21: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. శనివారం మండలంలోని కర్జవెల్లి, దిందా, కేతిని, గూడెం తదితర గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలోనే కర్జవెల్లి నుంచి గూడెం వరకు ఉన్న ప్రధానరహదారికి మరమ్మతులు, కేతిని-దిందా వాగుపై హైలెవల్ వంతెన నిర్మిస్తామని తెలిపారు. గ్రామాల్లో చాలామంది జ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రాగా వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. ప్రజలు సైతం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీసమస్య త్వరలోనే పరిష్క రిస్తానన్నారు. అనంతరం కేతినిగ్రామంలోని గిరిజనఆశ్రమపాఠశాలను తనిఖీచేశారు. ఈసందర్భంగా 5వతరగతి విద్యార్థుల విషయపరిజ్ఞానాన్ని పరీక్షిం చారు. విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లరసాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, మల్లయ్య, నానయ్య, సుధాకర్, మనోహర్‌గౌడ్, శంకర్, తుకారాం, నానాజీ, ఎర్రయ్య, రంగన్న, రమేష్, పురుషోత్తంచారి, పవన్,మురళీ,మోహన్, సంజీవ్,భాస్కర్, రామయ్య, సాయి, రేహన్, అతిక్, తిరుపతి పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు వైద్యపరీక్షలు

దహెగాం, సెప్టెంబరు 21: మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు శనివారం ప్రాథమికఆరోగ్యకేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీ మల్లికార్జున్ వైద్యపరీక్షలు నిర్వహించారు. జ్వరం, తలనొప్పితో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యపరమైన సూచనలు చేశారు.



దసరాకు రైతు భరోసా?

అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15వేలు రైతుభరోసా ఇస్తామని పేర్కొన్న ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు రుణమాఫీయే సరిగా అందలేదంటున్న రైతులు రైతుభరోసాను ఇస్తుందా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దసరానాటికి వానాకాలం, యాసంగి రెండు పంటల రైతు భరోసా డబ్బులు అందజేస్తామని ప్రభుత్వ పెద్దలు పేర్కొంటున్నట్లు సమాచారం.. అయితే కనీసం ఏదైనా ఒక పంట రైతుభరోసా అయినా మొదట ఇస్తే యాసంగి పెట్టబడికి అనుకూలంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

బెజ్జూరు, సెప్టెంబరు 21: రైతులకు ఏటా వానాకాలం, యాసంగి సీజన్‌లలో సాగుకు ఆర్థిక సాయం అందించడానికి గత ప్రభుత్వహయాంలో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రైతు భరోసాగా మార్పు చేసింది. రైతు భరోసా కింద ఆర్థిక సాయం జూలైలోనే అందాల్సి ఉండగా వివిధ కారణాల వల్ల ప్రభుత్వం ఆలస్యం చేస్తూ వచ్చింది. రుణ మాఫీ నేపథ్యంలో రైతు భరోసాను ప్రభుత్వం పక్కన బెట్టింది. ఆగస్టు15 నుంచి రుణమాఫీ మూడు విడతలుగా చేసినా ఇంకా చాలామంది రైతులకు సొమ్ము అందలేదు. మాఫీఅయిన వారికి సైతం చాలావరకు ఇంకా బ్యాంకర్లు తిరిగి రుణాలు ఇవ్వలేదని రైతులంటున్నారు. ఈక్రమంలో అక్టోబరులో దసరాకు రైతు భరోసా ఇవ్వనున్నామని ప్రభుత్వ పెద్దలు అంటుండటంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వానాకాలం సీజన్ పంట కాలం మరో 15రోజుల్లో ముగియనుంది. పంట మొదట్లో ఇచ్చినా చాలన్నట్లుగా జిల్లావ్యాప్తంగా 1,42,596మంది రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 16,400మంది పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులు కూడా ఉన్నారు. జిల్లాలో 3.60లక్షల ఎకరాల్లో పత్తి, 40వేల ఎకరాల్లో వరి, 20 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేస్తున్నారు.

మార్గదర్శకాలపై మదనం..

ఇక ప్రభుత్వం రైతు భరోసా నిధుల జమకు సంబంధించిన మార్గదర్శకాలు ఏవిధంగా ఉండబోతున్నాయనే దానిపై ఆందోళనతో చెందుతున్నారు. ముఖ్యంగా సన్నకారు రైతులకు ఎలాంటి ఢోకా లేకున్నా, పెద్దరైతుల్లో మాత్రం ఆందోళన ఉంది. కటాఫ్ ఎన్ని ఎకరాలు ఉండబోతుందో అన్న సందేహాలు ఉన్నాయి. ప్రభుత్వం పదెకరాల్లోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే మిగితా వారికి రైతుభరోసా దూరం కానుంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి కూడా భరోసా కోత పెట్టాలన్న యోచనతో ఉంది. ఇలాంటి వాటన్నింటికి నెలాఖరు లోపు స్పష్టత వచ్చే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంటున్నారు. ఇప్పటి వరకైతే ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పెరుగుతుందన్న ఆశ..

అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15వేలు రైతుభరోసా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం యాసంగి రైతు భరోసా ఇవ్వటానికి నిధులు సిద్ధం చేయగా ఎన్నికల సంఘం నిలిపి వేసింది. ఇక అప్పటి నుంచి రైతు భరోసా రైతులకు అందలేదు. తాజాగా ప్రభుత్వం దసరాకు భరోసా ఇస్తామంటున్నది. ప్రస్తుతం మరోనెల రోజుల్లో యాసంగి సీజన్ కూడా మొదలవు తుంది. రెండు పంటలవి కలిపి ఎకరాకు రూ.15వేలు జమ చేస్తుందా లేక వానాకాలంవి మాత్రమే జమ చేస్తుందా అన్నదానిపై కూడా స్పష్టత రాలేదు.

మార్గదర్శకాలు రాలేదు..
రామకృష్ణ, ఇన్‌చార్జి ఏవో

రైతు భరోసాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లయితే మండల వ్యాప్తంగా అందుకు తగ్గట్లు కసరత్తు చేస్తాం. అర్హులైన రైతులందరికీ భరోసా అందేలా కృషిచేస్తాం. ప్రభుత్వం ఇప్పటికే రైతు రుణమాఫీ చేయడంలో పూర్తిస్థాయిలో దృష్టిసారించింది.

విద్యుత్ అధికారుల పొలం బాట

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 21: రైతుల సమస్యల పరిష్కారానికి పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ వాసుదేవ్ తెలిపారు. ఇందులో వంగిన పోల్స్‌ను, లూస్‌లైన్‌లను సరిచేస్తున్నామన్నారు. లూస్ లైన్ల మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తీగలమధ్య అవసరం ఉన్నచోట స్పేసర్స్ పెడుతున్నామని, మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నా మని మోటార్లకు పెట్టుకున్న ఆటోస్టార్టర్ల వల్ల నిరంతరంగా మోటార్లు నడవడం వల్ల నీరు వృథా అవుతుందన్నారు. అలాగే మోటార్ల జీవిత కాలం తగ్గిపోయి త్వరగా మోటార్లు దెబ్బతినే ఆస్కారం ఉందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా కరెంటుపనులు చేయకూడదన్నారు. ప్రమాదాలు జరిగితే నిండు ప్రాణాలు కోల్పోతారన్నారు. రైతులకు 24గంటలు అందుబాటులో ఉండే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.



ఆసిఫాబాద్‌లో నిర్మానుష్యంగా మారిన రోడ్డు

జిల్లాలో బంద్ సంపూర్ణం.. ప్రశాంతం

● నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాల డిమాండ్ ● పోలీసుల పటిష్ఠ బందోబస్తు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 21: జైనూరు మండలంలో ఆదివాసీమహిళపై అత్యాచారయత్నం, హత్యాయత్నం చేసిన నిందితున్ని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ, ఆదివాసీ సంఘాలు శనివారం రాష్ట్రబంద్‌కు పిలుపునివ్వగా జిల్లాకేంద్రంలో బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. జిల్లాకేంద్రంలోని వ్యాపార, వాణిజ్యసముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించి మద్దతు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ముందస్తుగా సెలవులు ప్రకటించగా ప్రభుత్వ పాఠశాలలను ఆదివాసీ సంఘాల నాయకులు వెళ్లి మూసి వేయించారు. ఆర్టీసీ బస్సులు కూడా అరకొరగా నడిచాయి. దీంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బంద్ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు కరుణాకర్, రామనుజం నేతృత్వంలో సీఐసతీష్, ఎస్సైలు రాజేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులుబలగాలతో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌చౌక్, కుమరం భీం చౌక్‌లో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి వెంటనే ఉరిశిక్ష వేయించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్‌చేశారు. 1970తర్వాత ఏజెన్సీలోకి వచ్చిన గిరజనేతరులను మైదానప్రాంతాలకు పంపించాలని ఆదివాసీ భూములను కబ్జాచేసి పట్టాలు పొందిన వారందరిపై చర్యలు తీసుకొని తిరిగి ఆదివాసీలకు ఆ భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు రాజ్‌కుమార్, తిరుపతి, భీంరావు, రాంకిషన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో..

బెజ్జూరు/వాంకిడి/కెరమెరి: జైనూరులో ఆదివాసీ మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన షేక్ మగ్దుంను వెంటనే శిక్షించాలని డిమాండ్‌చేస్తూ శనివారం ఆదివాసీ, తుడుందెబ్బ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్రబంద్ మండలాల్లో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు ఉదయం నుంచి దుకాణాలు, హోటళ్లు, కిరాణ, జనరల్‌స్టోర్‌లను మూసివేయించారు. బెజ్జూరులో ఎస్సై విక్రంకు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఆసిఫాబాద్‌లో పోలీసుల బందోబస్తు



కార్మికుల నిధులను అభివృద్ధికి కేటాయిస్తారా?



మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21: దేశ ప్రగతికి పాటుపడుతున్న సింగరేణి కార్మికులకు ప్రభుత్వం చెప్పిన విధంగా రూ.1500 కోట్లు చెల్లించాల్సి ఉండగా 795కోట్లు 33శాతంతో చెల్లిస్తున్నారని ఇవి ఏం లెక్కలో అర్థం కావడం లేదని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి ఆరోపించారు. శనివారం టీబీజీకేఎస్ కార్యాయలంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన లాభాలను వాస్తవంగా వెల్లడించి కార్మికులకు లాభాల వాటా ఇచ్చారన్నారు. ఈసారి లాభాలు 4701కోట్లు రాగా దీనిలో 33శాతం చెల్లిస్తున్నామని చెప్పారని, 33శాతం అంటే 1550కోట్లు అని ప్రశ్నించారు. దీనిలో అభివృద్ధి కోసం 2వేల కోట్లను మళ్లించారని ఇది సరైంది కాదన్నారు. ఇది కార్మికులను మోసం చేయడమేనని తెలిపారు. లాభాల వాటా ఒక్కో కార్మికుడికి రూ.4లక్షలు రావాల్సి ఉండగా కనీసం 2లక్షలు కూడా వస్తాయోలేదోనని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని తమ యూనియన్ ఎండగడుతుందన్నారు. సమావేశంలో నాయకులు రాజశేఖర్, మేడిపల్లి సంపత్, జె. రవీందర్, ఈశ్వర్, దాసరి శ్రీనివాస్, సంపత్, వెంకటరమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితమే లాభాల వాటా

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే లాభాల వాటా సాధించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. 2023-24ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 33 శాతం లాభాల వాటా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తమ యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత కాంట్రాక్టు కార్మికులకు సైతం 5వేల రూపాయలు లాభాల వాటా కల్పించామని తెలిపారు.

ఏఐటీయూసీదే ఘనత..

రెబ్బెన: కార్మికుల లాభాల వాటా ఇప్పించిన ఘనత ఏఐటీయూసీదేనని ఆ సంఘం బ్రాంచ్‌సెక్రెటరీ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి తెలిపారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడారు. లాభాల వాటాతోపాటు కాంట్రాక్టు కార్మికలకు కూడా రూ.5వేలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సముద్రాల ఆనంద్, కె కిరణ్‌బాబు, పిట్ సెక్రెటరీ అంబటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీ క్యాంటీన్‌లో లోపించిన నాణ్యత

● ఆందోళన చేసిన కార్మికులు

జైపూర్, సెప్టెంబరు 21: ఎస్టీపీపీలో పవర్‌మేక్ కంపెనీ నిర్వహిస్తున్న క్యాంటీన్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని శనివారం కాంట్రాక్టుకార్మికులు క్యాంటీన్ ఎదుట ఆందోళనచేపట్టారు. మొదటి షిఫ్టుకు హాజరైన కాంట్రాక్టు కార్మికులు టిఫిన్ చేస్తుండగా అందులో పురుగులు వచ్చాయన్నారు. ఉదయం పెట్టే టిఫిన్‌లో పురుగులు వస్తున్నాయని, గతంలో ఎన్నోసార్లు సింగరేణి యాజమాన్యం, ఎస్టీపీపీ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదన్నారు. విషయం తెలుసుకున్న ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లాఅధ్యక్షుడు పేరం రమేష్, ఎస్టీపీపీ ఐఎన్‌టీయూసీ ప్లాంట్ ఇన్‌చార్జీ రాకేష్‌గౌడ్ అక్కడకు చేరుకుని సింగరేణిలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. వేలమంది ఉద్యోగులు, కార్మికులు పనిచేసేసంస్థలో నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించకపోవడం బాధాకరమన్నారు. కొంతమంది అవినీతి అధికారుల వల్ల సింగరేణికి చెడ్డపేరు వస్తుందన్నారు. ఎస్టీపీపీలో క్యాంటీన్ నిర్వహించే వ్యక్తిని సస్పెండ్‌చేసి కొత్తవారికి బాధ్యతలు అప్పగించాలన్నారు. అనంతరం ఎస్టీపీపీ పర్సనల్ మేనేజర్ మోహన్‌సింగ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని నాణ్యమైన టిఫిన్, భోజనాలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన విరమించి విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్మికసంఘం నాయకులు కృష్ణ, మల్లేష్, రాజిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

'కష్టపడితే ఉన్నత స్థాయికి'

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21: సింగరేణిలో కష్టపడి పనిచేస్తే ఉన్నతస్థాయికి చేరుకుంటారని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. శనివారం జీఎం కార్యాయలంలో మెడికల్ ఇన్వాడిలేషన్ కింద ఎంపికైనవారికి కారుణ్య నియామపత్రాలు అందించి మాట్లాడారు. కొత్తగా ఉద్యోగంలో చేరేవారు సంస్థ మనదనే భావనతో ఉత్పత్తికి కృషిచేస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు రాజేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్, ఆసీఫ్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

'సేవా సమితి సేవలు గొప్పవి'

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21: సింగరేణి సేవాసమితి సేవలు గొప్పవని మాజీ సేవాసమితి అధ్యక్షురాలు సవితమనోహర్ తెలిపారు. శనివారం ఎల్లందుక్లబ్‌లో ఆమెను సేవాసమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ సేవాసమితి ద్వారా మహిళల సంక్షేమంకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరంనూతన సేవాసమితి స్వరూపరాణి దేవేందర్ మాట్లాడుతూ సేవాసమితి అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులుఆసీఫ్,సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన లాభాల వాటా

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: కార్మికులకు మెరుగైన లాభాలవాటా ఇవ్వాలని తమ యూనియన్ సెక్రెటరీజనరల్ బి జనక్‌ప్రసాద్ విన్నవించగా, ప్రభుత్వం 33శాతం అందించినట్లు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు తెలిపారు. లాభాల వాటాగా 796కోట్లు అంటే ఒక్కో కార్మికుడికి ఒక లక్ష 90 వేల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు 5 వేల రూపాయలు అందిస్తారన్నారు. అనంతరం యూనియన్ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్‌కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జాతీయనాయకుడు సీహెచ్‌భీంరావు,కేంద్ర ఉపప్రధానకార్యదర్శి కలవేన శ్యామ్, కేంద్రకార్యదర్శి ల్యాగలశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేస్తున్న నాయకులు

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులను సంస్థకే కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకులను వేలంలో పెట్టకుండా సింగరేణికి ఇవ్వాలనిడిమాండ్‌చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఎస్ ఆర్పీ1, షిర్కె సివిల్‌కార్యాలయం, సుందరయ్య కాలనీలలో శనివారం సంతకాల సేకరణచేపట్టారు. ముఖ్య అతిథిగా సంకెరవి హాజరైమాట్లాడారు. జూలై 29నుంచి ఆగస్టు5వతేదీవరకు సింగరేణి పరిరక్షణకు యాత్ర చేపట్టినట్లు గుర్తుచేశారు. రెండోదశలో భాగంగా సంతకాల సేకరణచేపట్టామని, వీటినికేంద్ర బొగ్గగనులశాఖ మంత్రి కిషన్ రెడ్డికి అందిస్తామన్నారు.

కార్మికులకు మెరుగైన లాభాల వాటా ఇప్పించింది ఐఎన్‌టీయూసీనే

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21: సింగరేణి కార్మికులకు మెరుగైన లాభాలవాటా ఇప్పించింది ఐఎన్‌టీయూసీయేనని సెంట్రల్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య,ఏరియా ఉపాధ్యక్షుడు దేవిభూమయ్య తెలిపారు. శనివారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గతంలో సింగరేణి సంస్థ బీఐఎఫ్ఆర్‌లోకి వెళ్లినప్పుడు సంస్థను కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. లాభాల వాటా రావడానికి ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఎంతో కృషి చేశారని తెలిపారు. సమావేశంలో నాయకులు రాంశెట్టి నరేందర్, పుల్లూరి లక్ష్మణ్,బిక్షపతి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 21: గనులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా జీఎం కార్యాలయంలో చెత్తా,చెదారాన్ని తొలగించారు. జీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10వేల లాభాల వాటా ఇవ్వాలి

బెల్లంపల్లి/శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు లాభాల వాటా ఇవ్వడం నామమాత్రమేనని, రూ.10వేల లాభాల వాటా ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, సింగరేణికాలరీస్ కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్రఅధ్యక్షుడు డి బ్రహ్మానందం వేర్వేరుగా డిమాండ్ చేశారు. శనివారం ఆయా ఏరియాల్లో వారు మాట్లాడుతూ పీఎల్ఆర్ బోనస్‌లో కూడా కాంట్రాక్టు కార్మికులను భాగస్వామ్యులను చేయాలన్నారు. సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికులందరికి లాభాల వాటా చెల్లించాలని తెలిపారు. అలాగే కనీస వేతనం రూ.26వేలు వచ్చేలా జీవోను విడుదల చేయాలన్నారు. బెల్లంపల్లి సమావేశంలో నాయకులు శ్రీనివాస్, చరణ్, దేవమ్మ, కరుణ, మైసక్క, పద్మ, పోసక్క, గణేష్, రాములు, అమృత రాజేశ్వరి, భూమయ్య కృష్ణవేణి, శ్రీరాంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో అప్పారావు, శంకర్, సుధాకర్, వెంకన్న, సమ్మయ్య, సత్యక్క, కవిత, శారద, మల్లేశ్వరి, విజయ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ స్టాఫ్‌పై బెదిరింపులు తగవు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: ఎస్ఆర్పీ1గనిలో తమను బెదిరింపులకు గురిచేయడం తగదని మైనింగ్ సిబ్బంది అన్నారు. శనివారం వారు గనిపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఓయూనియన్‌కు చెందిన నాయకుడు తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు తాను చెప్పిన పనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తమను4,5 నెలలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. శుక్రవారం సైతం తమతో వాగ్వాదానికి దిగగా, తాము కొద్దిసేపు పనులు నిలిపివేశామని తెలిపారు. అధికారులు స్పందించి తమ పనులకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

మైనింగ్ సిబ్బందిని బెదిరింపులకు గురిచేస్తున్న నాయకుడిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్ ఒకప్రకటనలో తెలిపారు. వృత్తి పరంగా బాధ్యతాయుతమైన హోదాలో కొనసాగుతూ, అనాలోచితంగా దౌర్జన్యానికి పాల్పడడం సరికాదన్నారు. అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగకుండా చూడాలని కోరారు.

చిరస్మరణీయుడు అమరజీవి నర్సయ్య

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: సింగరేణి కార్మిక ఉద్యమనేత, అమరజీవి పుచ్చకాయల నర్సయ్య చిరస్మరణీయుడని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. నర్సయ్య 30వవర్ధంతిని పురస్కరించుకుని శనివారం రాత్రి నర్సయ్య స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఒకప్పుడు 190మస్టర్లు నిండని బదిలీ ఫిల్లర్ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే డిపెండెంట్ హక్కు ఉండేది కాదని, ఈ విషయంలో నర్సయ్య హైకోర్టులో కేసువేసి డిపెండెంట్ హక్కు కల్పించారని గుర్తు చేశారు. అలాగే ఒకవైపు ఏఐటీయూసీ నేతగా ఉంటూనే, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్‌గా సేవలందించారని కొనియాడారు. కార్మికులు అమితంగా ఆదరించే నర్సయ్యను ఓర్వలేని కొందరు అతివాదులు హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన చూపిన దారిలో నడిచేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉపప్రధానకార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, జిల్లా కార్యదర్శి మేకల దాసు, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కిషన్ రావు పాల్గొన్నారు.

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
సంగీత 70 - ఆర్.సి.పురం
ఈశ్వర్ 70 - అత్తాపూర్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
శివశక్తి 70ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరామ్ 70 - మల్కాజిగిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
ఏషియన్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట
శ్రీ శివాని - దిల్‌సుఖ్‌నగర్
బిక్యాన్ - హైటెక్‌సిటీ
సినిమాస్ - బాలానగర్
పివిఆర్ - ఎర్రమంజిల్
సినిమాస్ - చందానగర్
పివిఆర్ - ముసారాంబాగ్
సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి
రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
జీపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.ఎస్.ఎమ్ మాల్ - బంజారాహిల్స్
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ
ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
వెక్టర్ సత్య - కవాడిగూడ
టివోలి - సికింద్రాబాద్
లులు మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
షా హైదరాబాద్ - చింతల్
పి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి
లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ
జి.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
శాంతి 70ఎంఎం - నారాయణగూడ
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
కోహినూర్ 70 - దిల్‌సుఖ్‌నగర్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్
సర్దార్ 70 ఎ/సి - అల్వాల్
శ్రీసాయిరాజా 70 - ముషీరాబాద్
వైజయంతి 70 ఎ/సి - నాచారం
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్
సాయిరంగ 70 - మియాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
BR హైటెక్ - మాదాపూర్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
విజేత 70 ఎ/సి - బోరబండ
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
విమల్ 70 ఎ/సి - బాలానగర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్
శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం
తాక్సూర్తి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం
సప్న 70 ఎ/సి - కాటేదాన్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
రంగ 70ఎంఎం - జీడిమెట్ల
శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సినీపోలిస్ సెన్సేషన్ - ఖైరతాబాద్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
ముకుంద్ 70 - మేడ్చల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SUPER HIT నేడే చూడండి
హీరో విశ్వంత్ (కేరింత ఫేమ్) నటించిన 'మ్యూజికల్ లవ్‌స్టోరీ'



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
పివిఆర్ ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 2.00pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.15pm
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am
శ్రీ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.40pm
పివిఆర్ పివిఆర్ - ముసారాంబాగ్ 2.20pm
సినిమాస్ - బాలానగర్ 4.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.15pm
సినిమాస్ - చందానగర్ 11.30am
RELEASING BY SAHASRA ENTERTAINMENTS
THRO PARAM JYOTHI FILMS 9848028739,9299999549

విజయవంతమైన 3వ వారం



సినీపోలిస్ సెన్సేషన్ - ఖైరతాబాద్ 6.30pm
GLOBAL CINEMAS RELEASE

PEEPING MOON TANU SHUKLA | GLAMSHAM IQBAL PERVEZ | FILMFARE DEVESH SHARMA
ABP LIVE AMIT BHATIA | TELLY CHAKKAR MITUL KANSARA | INDIA TV ASEEM SHARMA
BHAVIKK SANGGHVI | FILMFARE DEVESH SHARMA | ZOOM KUSUMIKA DAS
PUNJAB KESARI JYOTSNA RAWAT | DAINIK SAVERA PRIYANKA | MissMALINI
IN CINEMAS NOW



AMB CINEMAS GACHHIBOWLI, 1:45, 10:30 p.m.
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR, 12:00, 8:20 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 10:50 a.m., 4:55, 11:00 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 1:50, 11:00 p.m. | IRRAM MANZIL, 5:10, 7:55 p.m. | MUSARAMBAGH, 1:10, 8:20 p.m. | CENTRAL MALL - PANJAGUTTA, 1:20, 10:40 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 1:20, 10:40 p.m. | PRESTON PRIME - GACHIBOWLI, 1:50 p.m. | GVK ONE - BANJARA HILLS, 2:40, 8:20 p.m. | MP MALL - KACHIGUDA, 4:50, 10:40 p.m. | GSM MALL - MIYAPUR, 2:30, 8:00 p.m. | SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 1:50, 8:00 p.m. | ASHOKA - KUKATPALL, 2:00, 8:10 p.m. | PRISM MALL - GACHIBOWLI, 5:20 p.m.
Cinepolis: LULU - KUKATPALLY, 1:00, 5:40 p.m. | MANTRA - ATTAPUR, 3:25, 8:35 p.m. | SUDHA - SHALIBANDA, 3:25, 5:25, 6:40 p.m. | DSL - UPPAL, 3:55, 8:25 p.m.
ASIAN: CINE PLANET - KOMPALLY, 1:45, 7:30 p.m. | M CUBE MALL - ATTAPUR, 4:30, 10:30 p.m.
GACHHIBOWLI, 12:00, 5:30 p.m.
AAA CINEMAS AMEERPET, 1:15, 7:30 p.m. | TIVOLI SECUNDERABAD, 2:00, 10:30 pm | MOVIE MAX AMR - MOULALI, 10:15, 1:45, 7:00 p.m. | APARNA MALL NALLAGANDLA, 10:40, 1:00, 6:10 p.m.

కేంద్ర మంత్రి దిష్టి బొమ్మ దహనం

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 21: రామకృష్ణాపూర్‌లో రాహుల్ గాంధీపై బిజెపి నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ క్యాతనపల్లి క్రాస్‌రోడ్ ఎంఎన్‌ఆర్ గార్డెన్స్‌వద్ద హైవేరోడ్డుపై రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకోచేసి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన అనుచితవ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ రెడ్డి, పల్లె రాజు, గోపతి రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నస్పూర్‌లో స్వచ్ఛత రన్

నస్పూర్, సెప్టెంబరు 21: నస్పూర్ మున్సిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా శనివారం మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛతరన్, మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందుగా ఆయా వార్డుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వివరిస్తూ రన్ నిర్వహించారు. వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛతాహి కార్యక్రమం

మందమర్రిరూరల్, సెప్టెంబరు 21: మండలంలోని ఆదర్శ పాఠశాలలో శనివారంస్వచ్ఛతాహి కార్యక్రమాన్నినిర్వహించారు. విద్యార్థులతో ప్లాస్టిక్,చెత్త,చెదారం తీసివేయించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సారాతస్లీమా, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోజు పారిశుధ్య పనులు చేయాలి

చెన్నూరు, సెప్టెంబరు 21: గ్రామాల్లో రోజు రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేయించాలని డివిజనల్ అధికారి ధర్మరాణి సూచించారు. శనివారం బుద్దారం, సంకారం గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా చూడాలని, రోజు పారిశుధ్య పనులను చేయాలని సూచించారు. ఇంటింటికి చెత్త సేకరించి పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఎంపీవో అజ్మత్ ఆలీ, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, చంద్రశేఖర్ ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 19 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమంలో బాగంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత కీ భగీదరి కార్యక్రమాన్ని చేపట్టి చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. 29వ వార్డులోని ప్రజలకు తడి,పొడి చెత్తపై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, సానిటరి ఇన్‌స్పెక్టర్ ఉదయ్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో హోమం

నస్పూర్, సెప్టెంబరు 21: హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి ఆలయంలో శనివారం సంకట హర చతుర్థిని సందర్భంగా పూజలు, హోమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. సాయంత్రం స్వామి వారికి మహా పంచ ఫలామృతాభిషేకం నిర్వహించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా లడ్డూను వేలం వేయకుండా భక్తులకు పంపిణీ చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతి రావు తెలిపారు. చంద్ర దర్శనం అనంతరం నిర్వహించారు.

రక్తదానం చేసిన బీజేపీ నాయకులు

చెన్నూరు, సెప్టెంబరు 21: ప్రధానిమోదీ పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణ బీజేవైఎం నాయకులు రక్తదానం చేశారు. మంచిర్యాల జిల్లాబీజేవైఎంఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో అధ్యక్షుడు సుంకరి శ్రావణ్, శ్రీకాంత్, సాయికృష్ణ రక్తదానం చేశారు.

జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

కన్నెపల్లి, సెప్టెంబరు 21 : కన్నెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 17 ఫుట్‌బాల్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రమేష్ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ నెల 19న మంచిర్యాలలో జరిగిన అండర్ 17 ఫుట్‌బాల్ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు గడ్డం సాగరిక, రంజిత్, అనూషలు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ వహీదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ యువకుడి మృతి



వెంకటేష్ (ఫైల్)

కాసిపేట, సెప్టెంబరు 21: దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండా పూర్ యాపకు చెందిన మక్కల వెంకటేష్ (33) హైద్రాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కొంత కాలంగా మద్యానికి బానిసై అనారోగ్యం పాలయ్యాడు. ఈనెల 18న పొలం వద్ద మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. సమీపంలో ఉన్న వారు గమనించి 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

తల్వార్‌తో దాడి చేసిన వ్యక్తుల అరెస్టు

బెల్లంపల్లి, సెప్టెంబరు 21: రాంనగర్‌కు చెందిన వేల్పుల శ్రావణ్, అతని స్నేహితులపై తల్వార్‌తో దాడి చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్ర సమయంలో రాంనగర్‌కు చెందిన వేల్పుల శ్రావణ్‌ను పాతకక్షలతో హత్య చేయాలనే ఉద్దేశ్యంతో పట్టణానికి చెందిన రాసబతుల గణేష్ అనే రౌడీషీటర్, గుగ్లస్ శ్రీను అలియాస్ శ్రీనివాస్ సహాయంతో తల్వార్‌తో దాడి చేశారు. గాయాలైన శ్రావణ్ వారి నుంచి తప్పించుకుని ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న లాడ్జిల సీజ్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 21: జిల్లా కేంద్రంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రెండు లాడ్జిలను రెవెన్యూ పోలీస్ అధికారులు శనివారం సీజ్ చేశారు. సీఐ బన్సీలాల్ మాట్లాడుతూ సాయినాథ్ రెసిడెన్సీ, వెంకటేశ్వర లాడ్జిలలో వ్యభిచారం నిర్వహిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని యజమానులు, నిర్వాహకులు, విటులపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేశామన్నారు. అయినా వారి పద్ధతి మార్చుకోకపోవడంతో వాటిని సీజ్ చేయాలని సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను ఆదేశించడంతో తహసీల్దార్ సమక్షంలో లాడ్జిలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. లాడ్జిలు, గెస్ట్‌హౌస్‌లు, ఇండ్లను అద్దెకు తీసుకొని వ్యభిచారం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని సీఐ హెచ్చరించారు.

పోగొట్టుకున్న ఫోన్లను అప్పగించిన సీఐ

మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 21: జిల్లా కేంద్రానికి చెందిన 10 మంది తమ ఫోన్లను పోగొట్టుకోగా సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి శనివారం పట్టణ సీఐ బన్సీలాల్ బాధితులకు అప్పగించారు. సీఐ మాట్లాడుతూ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వాటిని గుర్తించి రామగుండం సీపీ, మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు బాధితులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సెలింగ్

హాజీపూర్, సెప్టెంబరు 21: డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులు 36 మందికి శనివారం ఎస్ఐ గోపతి సురేష్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనం నడిపే వారితో పాటు ముందు వచ్చే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అనంతరం వీరిని లక్షెట్టిపేట కోర్టులో హాజరు పర్చగా జడ్జి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన వాహనాల వేలం

బెల్లంపల్లి, సెప్టెంబరు 21: ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన వివిధ వాహనాలకు ఈ నెల 25న ఉదయం 10 గంటలకు బెల్లంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలకు వేలం వేయడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు వాహన విలువలో 50 శాతం ముందస్తుగా డిపాజిట్ చేయాలని సూచించారు. ఇతర వివరాలకు ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



మంచిర్యాల, తాండూరులో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

గర్మిళ్ల, సెప్టెంబరు 21: మంచిర్యాలలోని బైపాస్ రోడ్డు చౌరస్తా వైశ్యభవన్ ఎదుట ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. మంచిర్యాలలో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహ సాధన సమితి అధ్యక్షుడు బండి మల్లికార్జున్, నాయకులు బాపు, సుధాకర్, సత్తయ్య, మల్లికార్జున్, రమేష్, వాసు, సత్యం, రాజబాపు, రమేష్ పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సంస్థ నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వెంకటయ్య, నారాయణ, దామోదర్, రాజేశం, రామస్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని బీసీ సంఘం నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, నర్సింహులు, చంద్రయ్య, భాస్కర్‌గౌడ్, నర్సయ్య, విజయ్, శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

తాండూర్: మండల కేంద్రంలోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటాలు చేసిన వీరుడన్నారు. బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాంచందర్, రాజేశం, ఈశ్వరయ్య, వాసాల నాగరాజు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆడెపు తిరుపతి, వేముల వెంకటేశం, సారంగపాని, బండ రవి, సమ్మయ్య, కొండ కుమార్, పాల్గొన్నారు.

మంత్రికి సన్మానం



మందమర్రిటౌన్, సెప్టెంబరు 21: రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ హైద్రాబాద్‌లో శనివారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించారు. గత నెలలో గోదావరిఖనికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలని కోరానని తెలిపారు. లాభాల వాటా కాంట్రాక్టు కార్మికులకు వచ్చేలా చేసినందుకు మంత్రిని సన్మానించినట్లు జనక్ ప్రసాద్ తెలిపారు. సెంట్రల్ నాయకులు నర్సింహారెడ్డి, వికాస్‌కుమార్ పాల్గొన్నారు.

పోషణమిత్ర కార్యక్రమం పరిశీలన

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 21: మంచిర్యాల సాయికుంటలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో జరిగిన పోషణ మిత్ర కార్యక్రమాన్ని శనివారం డీఎంహెచ్‌వో హరీష్ రాజ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు రక్తహీనత, ఇతర పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. డాక్టర్ అనిత, డిప్యూటీ డీఎంహెచ్‌వో అశోక్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

ఆలయ భూమి సర్వే

బెల్లంపల్లి, సెప్టెంబరు 21: ఆకెనపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి దేవస్థానం భూమిని శనివారం దేవాదాయ ధర్మాదాయ ఆదిలాబాద్ సహాయ కమిషనర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం భూమి సర్వే నంబరు 12/6లో ఉన్న మూడు ఎకరాల 2 గుంటల భూమిని కొందరు కబ్జాచేశారనే ఫిర్యాదు మేరకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. మరో రెండు సార్లు సర్వే నిర్వహించి ఉన్నతాధికారు లకు నివేదికలు అందిస్తామని ఆయన తెలిపారు. అధికారులు సునీత, అనిల్, ఆదిలాబాద్ డివిజన్ పరిశీలకులు రవికిషన్, ఈవోలు రమేష్, వేణు గోపాల్, రవి, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

దండేపల్లి, సెప్టెంబరు 21: అల్లీపూర్ గ్రామానికి చెందిన నలుగురు నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా సరుకులను శనివారం అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు గ్రామానికి చెందిన రామగుండం ఎస్సై జీవన్ చేతులమీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ మిత్రులు ఫౌండేషన్ స్థాపించిన అనతికాలంలోనే సేవ కార్యక్రమాలు నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. నావంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మాజీ సర్పంచు రాజయ్య, ఫౌండేషన్ అధ్యక్షకార్యదర్శు భానుప్రసాద్, నవీన, కుమారస్వామి, లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

కాసిపేట: రొట్టెపల్లి పంచాయతీలోని కొత్త, పాత తిర్యాలపూర్‌లోని 45 నిరుపేద గిరిజన కొలాం కుటుంబాలకు శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ భాస్కర్‌రెడ్డి 12 రకాల సరుకులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నిరాశ్రయులు కాగా కొందరికి పోషణ భారమైందన్నారు. మారుమూల గ్రామాల్లో సరుకులు అందిస్తున్నామని తెలిపారు. మధుసూదన్‌రెడ్డి, చందూరి మహేందర్, సత్యపాల్‌రెడ్డి, సంతోష్‌కుమార్, సత్యనారాయణరావు, ఎడ్ల కిషన్, కవితహన్మంతు పాల్గొన్నారు.

కార్మికుల మరణాలను గని ప్రమాదాలుగా గుర్తించాలి

-మావోయిస్టు కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్

మంచిర్యాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఇటీవల జరిగిన కార్మిక మరణాలను యాజమాన్యం గని ప్రమాదాలుగా గుర్తించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా ఇందారం 1ఏ గనిలో ఎలవేన శ్రీనివాస్ రిటన్ పని స్థలంలో పనిచేస్తూ ఊపిరాడక చనిపోయాడని, మందమర్రి కెకె 5 గనిలో మోకినపల్లి లక్ష్మన్ కోల్‌కట్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై గనిలో మృతి చెందాడని తెలిపారు. గని ప్రమాదాలుగా పరిగణించి చనిపోయిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, యూనియన్ నాయకులు కుమ్మక్కై మృతుల కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. జరిగిన ప్రమాదాలకు కార్మికులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు రక్షణ విషయంలో నిర్లక్ష్యం కనబరుస్తూ ప్రతిజ్ఞల పేరిట ఫొటోలకే పరిమితం అవుతున్నారని ధ్వజమెత్తారు. ఉత్పత్తే ధ్యేయంగా రక్షణ గాలికి వదిలి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు ఫ్రీ మాస్టర్లు పొందుతూ అధికారుల పనులు చేసి అర్హత లేకపోయినా సర్ఫేస్‌లకు డిప్యుటేషన్ల పేరిట అవకాశాలు పొందుతున్నారని ఆరోపించారు. కొందరు అధికారులు కార్మికులపై గుండాయిజాన్ని చలాయిస్తూ విందులు, వినోదాలు చేస్తున్నారని ఆరోపించారు. కొందరు టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు ఫ్రీ మాస్టర్లు పొందుతూ మేనేజ్‌మెంట్ దత్త పుత్రులుగా చలామణి అవుతున్న వారు తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. గోదావరిఖని అడ్రియాల ప్రాజెక్టులో విద్యుత్ షాక్‌కు గురైన కోల్ కట్టర్ కార్మికుడు రాజేందర్‌కు మెరుగైన చికిత్స అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ శాఖ అధికారులకు సన్మానం

లక్షెట్టిపేటరూరల్, సెప్టెంబరు 21: విద్యుత్ శాఖలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఏడీఈ ప్రభాకర్‌రావు, ఏఈ గణేష్‌లను ఉద్యోగులు శనివారం సన్మానించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ దివాకర్, లైన్‌మెన్‌లు నాగన్న, మల్లేష్, సత్యం, చందు, సతీష్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జంక్‌ఫుడ్‌తో అనారోగ్య సమస్యలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 21 : జంక్ ఫుడ్ తింటే అనారోగ్య సమస్యలు వస్తాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేష్‌లు తెలిపారు. శనివారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో హెల్త్ ఫుడ్, జంక్‌ఫుడ్‌పై అవగాహన కల్పించారు. పండ్లు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. జంక్‌ఫుడ్ తీసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

బెల్లంపల్లి, సెప్టెంబరు 21: ప్రజలకు హాని కలిగిస్తున్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని యూఎఫ్ఆర్‌టీఐ నియోజకవర్గ కోకన్వీనర్ సాగర్ వర్మ శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ డివైడర్లపై విషపూరితమైన ఈ చెట్లు ఉండడం వల్ల ప్రజలకు హానీ కలుగుతుందన్నారు. ఈ చెట్లు వాతావరణాన్ని కలుషితం చేస్తాయని తెలిపారు. నాయకులు నరేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన కిష్టాపూర్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో

మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 21: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వారధి ఫౌండేషన్ హైదరాబాద్ వారు జిల్లా సైన్స్ సెంటర్‌లో నిర్వహించిన డిబేట్, వ్యాసరచన పోటీల్లో కిష్టాపూర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీఈవో ఎస్.యాదయ్య తెలిపారు. పాఠశాల స్థాయిలో వృత్తి విద్య కోర్సులు ప్రవేశపెట్టడం వల్ల కల్గే లాభాలు అనే అంశంపై డిబేట్, విద్యాసంస్థల్లో కోఎడ్యుకేషన్ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా రాథోడ్ యోగేశ్వర్, గెడం కీర్తన, చేపూరి అరవిందరాణి, గెడం సందేశ్, వేల్పుల నరేందర్, ఉపారపు లిల్లీ గ్రేస్‌లు మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను డీఈవో, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దాముక కమలాకర్, ప్రకాష్ బానావత్, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, చౌదరి, పరీక్షల విభాగపు అధికారి దామోదర్, రాజ్‌కుమార్‌లు అభినందించారు.

ధ్యానంతోనే ఆరోగ్యం



మాట్లాడుతున్న జిల్లా ప్రధానన్యాయాధికారి ఎంవీ రమేష్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 21: ధ్యానంతోనే ఆరోగ్య వంత మైన జీవితం కలుగుతుందని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎంవీ రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రత్యేక సబ్‌జైలులో 'ధ్యానంతో సంతోషకరమైన ఆరోగ్యవంతమైన జీవితం' అనే అంశంపై విచారణ ఖైదీలకు రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడుఅలవాటైన మద్యం, ధూమపానం, మత్తు పదార్థాలవల్ల నియంత్రణ కోల్పోయి నేరాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి చెడువ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో గౌరవాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈసందర్భంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో జైలుసూపరింటెండెంట్ ప్రేంకుమార్, బ్రహ్మకుమారి రాణి,కోర్టుసిబ్బందిడివెంకటేశ్వర్లు,అంజనదేవి పాల్గొన్నారు.

ఘనంగా మంచిర్యాల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఆసిఫాబాద్‌రూరల్/ రెబ్బెన, సెప్టెంబరు 21: మంచిర్యాలజిల్లా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం జిల్లాకేంద్రంలో, రెబ్బెనలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీమండల అధ్యక్షుడు మసాదేచరణ్, మాజీఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్లు గాదవేణిమల్లేష్, మునీర్ అహ్మద్, నాయకులు అసద్, అబ్దుల్లా, కలీం, దత్తు, రఘు, ప్రతాప్, వసంత్‌రావు, శ్యాంరావు పాల్గొన్నారు.

సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం



స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 21: కాగజ్‌నగర్ ఓల్డుపాఠశాలలో శనివారం సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్‌మెంటు ఇంజనీర్ ప్రణీల్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత చేయటంతో ఎలాంటి వ్యాధులు దరికి రావన్నారు. కార్యక్రమంలో పునర్నవ సోషల్ ఫౌండేషన్ ప్రతినిధి బోర్లకుంట అశోక్, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 21: కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన చిలుముల పురుషోత్తంను కొట్టి, దూషించిన సంతోష్, రిమా యాదవ్, సాయిపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక వైన్స్‌లో సేల్స్‌బాయ్‌గా పనిచేస్తున్న పురుషోత్తంను పట్టణానికి చెందిన సంతోష్, రిమాయాదవ్, సాయి శనివారం రాత్రి కొట్టారు. కులం పేరుతో దూషించారు. ఈ మేరకు పురుషోత్తం ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



ఆసిఫాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు



వాంకిడిలో నివాళులు అర్పిస్తున్న లక్ష్మణ్ సేవాసదన్ సభ్యులు



తిర్యాణిలో నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

ఆసిఫాబాద్ రూరల్/వాంకిడి/బెజ్జూరు/తిర్యాణి/రెబ్బెన, సెప్టెంబర్ 21: మాజీమంత్రి, తెలంగాణ ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని శనివారం లక్ష్మణ్ సేవాసదన్, పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లో, మండలాల్లో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆసిఫాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పద్మశాలిసంఘం సభ్యులు ఆంజనేయులు, లింగయ్య, శ్రీకాంత్, ప్రణయ్, వాంకిడిలో లక్ష్మణ్ సేవాసదన్ సంస్థచైర్మన్ గాదే అవినాష్, వైస్‌చైర్మన్ అశోక్, ప్రధానకార్యదర్శి మడావిదౌలత్, కుమార్, శ్రీసత్యసాయి సేవా సంస్థ అధ్యక్షుడు గాదే అనిల్‌కుమార్, పద్మశాలి సంఘం నాయకులు ఎంగిలి రాకేష్, రాంచదర్, సంతోష్, శ్రీనివాస్, రామగిరి కుస్మాకర్, శాంతిలాల్, బెజ్జూరులో పద్మశాలి సంఘం నాయకులు తిరుపతి, వెంకటేష్ సత్యనారాయణ, పెంటన్న, సంజీవ్, శ్రీనివాస్, గణేష్, విజయ్‌కుమార్, శ్రీకాంత్, వెంకటేష్, నాగేష్, సదాశవ్, జావీద్, తిర్యాణిలో పద్మశాలిసంఘం సభ్యులు శంకర్, మల్లేష్, గౌరయ్య, సత్యనా రాయణ, రాజేష్, అంజన్న, అశోక్, రాములు, రాజు,తిరుపతి, వెంకటేష్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఎం నాలాలో పడి ఒకరి మృతి



నాలాలో శంకర్ మృతదేహం

కాగజ్‌నగర్, సెప్టెంబరు 21: సుభాష్‌కాలనీకి చెందిన మిరుదొడ్డి శంకర్(58) ఎస్పీఎం నాలాలో పడి శుక్రవారం రాత్రి మృతిచెందినట్టు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్ ఇంటికి వెళ్లతున్న క్రమంలో శుక్రవారం రాత్రి ఎస్పీఎం నాలాలో పడినట్టు తెలిపారు. తలకు గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతిచెందినట్టు తెలిపారు. ఈమేరకు కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఎస్పీఎం యాజమాన్యం బాధ్యత వహించాలి..

మిరుదొడ్డి శంకర్ మృతికి ఎస్పీఎం యాజమాన్యమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ కన్వీనర్ అంబాల ఓదెలు డిమాండు చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్పీఎం నాలా పూర్తిగా ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో వీధి దీపాలు కూడా లేవన్నారు. ఎస్పీఎం నాలాలో పడిన శంకర్‌కు మిల్లు నుంచి వెలువడే రసాయన జలాలు తాగటంతోనే మృతిచెందినట్టు పేర్కొన్నారు. జేకే యాజమాన్యం స్పందించి శంకర్ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ముందు ఏడుగురి బైండోవర్

వాంకిడి, సెప్టెంబరు 21: మండలంలోని సరండి గ్రామ శివారు చెరువుసమీపంలో బహిరంగ ప్రదేశంలో మందు సేవిస్తున్న ఏడుగురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపినవివరాల ప్రకారం.. మండలంలోని సరండి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడిచేయగా తాండురు మండలకేంద్రానికి చెందిన శాలిగం బానయ్య, మాస వెంకటస్వామి, పెద్దబోయిన మల్లేష్, కంపల చిన్నయ్య, రహ్మత్‌ఖాన్, కోట మురళి, సరండిగ్రామానికి చెందిన మడిశెట్టికార్తిక్ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్నారన్నారు. వారిని అదుపులోకితీసుకొని తహసీల్దార్ రియాజోద్దిన్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

ఈ బైండోవర్ కేసులో అనుమానాలెన్నో..

సరండి గ్రామశివారులో పట్టుకున్న వారి బైండోవర్ కేసులో ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయి. వాస్తవానికి, పోలీసులు చెబుతున్న వివరాలకు అసలు పొంతన లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో పోలీసుల తీరు భిన్నంగా కనిపిస్తోంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సరండి శివారులో మంచిర్యాల జిల్లా తాండురుకు చెందిన ఒక ప్రజాప్రతినిధికి చెందిన చేపల చెరువులున్నాయి. శుక్రవారం తాండూర్ మండలానికి చెందిన పలువురు అధికారపార్టీకి చెందిన నాయకులు సరండికి వచ్చి విందు చేసుకున్నారు. అక్కడే పేకాట కూడా ఆడారు. వారు పేకాటలో ఉండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన వారిలో జిల్లా స్థాయి నాయకులుండడంతో వారి పలుకుబడి ఉపయోగించి కేసుమొత్తం నీరు గార్చినట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అనుమానాస్పదంగా కనిపించారని..

అసలు పూర్తిగా ఊరికి సంబంధం లేని, ఎవరూ సంచరించని స్థలంలో మద్యం సేవిస్తూ అనుమానాస్పదంగా కనిపించారని పోలీసులు బైండ్ ఓవర్ చేశామని చెప్పడం విచిత్రంగా అనిపిస్తోంది. ఒకవేళ అదే నిజమైతే పట్టుబడిన నాయకులు అదే సమయానికి పోలీస్‌స్టేషన్ ఎందుకు వచ్చి నట్లు.. పేకాటాడుతున్నారనే సమాచారంతో వెళ్లామని చెబు తున్న పోలీసులు అక్కడ పేకాటరాయుళ్లను కాకుండా మద్యం సేవిస్తున్న వారిని ఎందుకు పట్టుకుని స్టేషన్‌కు తరలించారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇవే కాకుండా ఈ కేసులో ప్రతివిషయం అనుమానాస్పదంగానే కనిపిస్తోంది. పైనుంచి వచ్చిన ఒత్తిడా, లేక రాజకీయ పలుకుబడో కానీ ఈ కేసులో నాయకులను తప్పించి బినామీగా వేరే వ్యక్తుల పేర్లు చేర్చినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. ఈ విషయమై ఎస్సై ప్రశాంత్‌ను సంప్రదించగా అలాంటిదేమీ జరగలేదని అక్కడ మద్యం సేవిస్తున్న ఏడుగురిని బైండోవర్ చేశామని ఇంకా నలుగురు పరారీలో ఉన్నారని సమాధానమిచ్చారు.

బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

● ఎండాకాలం, వానాకాలం చెట్లనీడ, హోటళ్లే దిక్కు



రోడ్డుపైనే బస్సు ఎక్కుతున్న విద్యార్థులు, ప్రయాణికులు

సిర్పూర్(టి), సెప్టెంబరు 21: మండలకేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఇటు కాగజ్‌నగర్.. అటు కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి వైపునకు వెళ్లే ప్రయాణికులు రోడ్డుపైనే బస్సు ఎక్కాల్సి వస్తోంది. బస్టాండు లేక ప్రయాణికులు హోటళ్లు, కిరాణ దుకాణాల ఎదుట నిలబడి బస్సుకోసం నిరీక్షించాల్సి వస్తోంది. వర్షాకాలం, ఎండాకాలం ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం. ఇక ప్రతిరోజు మండలంలోని లోనవెల్లి, చింతకుంట, హుడ్కిలి తదితర మారుమూల గ్రామాల విద్యార్థులు కళాశాల, పాఠశాలకు రాకపోకలు సాగిస్తుంటారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంపీ డీవో కార్యాలయం ఎదుట గల బీసీ వసతి గృహంస్థలంలో బస్టాండు నిర్మాణానికి నిధులు కేటాయించింది. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేటికీ బస్టాండ్ నిర్మించలేదు. ఆర్టీసీ అధికారులు కేవలం కొన్నిరోజులు ఇక్కడ బోర్డు ఏర్పాటు చేసి ఒకటి రెండు రోజులు బస్సులను నిలిపారు. తదనంతరం మళ్లీ పాత పద్ధతిలోనే రోడ్డుపై బస్సులను నిలిపి ప్రయాణికు లను ఎక్కించుకుంటున్నారు. బస్టాండుతోపాటు సులభ్‌కాంప్లెక్స్, తాగునీటి వసతిలేకపోవడంతో ప్రయాణికులు అత్యవసర సమ యంలో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలకేంద్రంలో బస్టాండు నిర్మించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే లాభాల వాటా

రెబ్బెన, సెప్టెంబరు 21: ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే లాభాల వాటా వచ్చిందని బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ తెలిపారు. శనివారం గోలేటిలోసింగరేణి కాంట్రాక్టుఅండ్‌ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్మికులు చందు, ఇప్ప భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 21: ఆసిఫాబాద్‌లోని 33/11 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని ఏరియా లకు ఈనెల 22న ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.



అక్రమ కట్టడాలపై చర్యలు కొనసాగేనా?



- అక్రమ కట్టడాల తొలగింపునకు శ్రీకారం
- మరో 60 మందికి నోటీసులు జారీ
- అన్నింటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- లేదంటే కక్ష సాధింపు చర్యగా ముద్రపడే ఛాన్స్
- ఆంధ్రజ్యోతి కథనం అక్షర సత్యం

మంచిర్యాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడాలేని విధంగా అక్రమ కట్టడాలపై నస్పూర్ మున్సిపల్ అధికారులు తొలిసారి కొరడా ఝళిపించారు. అధికారుల తీరుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుండగా, జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. అయితే అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగించాలనే డిమాండ్లు వివిధ ప్రాంతాల్లో వినిపిస్తున్నాయి. నస్పూర్ ఘటనతో 'ఆంధ్రజ్యోతి' కథనం అక్షర సత్యమన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. 'కొన్నది నాలుగెకరాలు... అమ్మింది ఆరెకరాలు' శీర్షికన 2023 జూలై 8న 'ఆంధ్రజ్యోతి' జిల్లా అనుబంధంలో కథనం ప్రచురితమైంది. రియల్టర్ అక్రమంగా అమ్మిన రెండెకరాల స్థలంలోనే నస్పూర్‌లో అధికారులు కూల్చిన భవనం ఉండటం గమనార్హం.

ప్రభుత్వ భూమి ఆక్రమణ ఇలా..

నస్పూరు శివారు సర్వే నంబరు 40/అ, 40/ఆలో కొంత పట్టా భూమి ఉంది. అందులో నుంచి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒక్కో సర్వే నెంబర్ లో రెండెకరాల చొప్పున నాలుగు ఎకరాలను కొనుగోలు చేశాడు. అనంతరం దాన్ని విభజించి 2005 నుంచి 2010 వరకు విడుతల వారీగా విక్రయించాడు. ఇదిలా ఉండగా రెండు సర్వే నంబర్ల నుంచి నాలుగు ఎకరాలను అతడి భార్య పేరిట 2014లో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశాడు. మొత్తం వ్యాపారి కొన్న స్థలం నాలుగు ఎకరాలు భార్య పేరిటే ఉండగా, అమ్మిన స్థలం ఎక్కడి నుంచి వచ్చిందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

సదరు వ్యాపారి పట్టా భూమిని అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 42లోని రెండెకరాలను గుట్టుచప్పుడు కాకుండా ఆక్ర మించాడనే అభియోగాలు ఉన్నాయి. ఆ రెండెకరాలను ప్లాట్లుగా మార్చి విక్రయించాడు. సదరు స్థలంలోనే అధికారులు కూల్చిన ఐదంతస్థుల భవనం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ప్రభుత్వ భూమి విక్రయ సమయంలో తన పట్టా భూమి నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలుస్తోంది.

కబ్జాదారులపై చర్యలు ఉంటాయా...?

నస్పూర్ శివారు సర్వే నంబర్ 42లో అధికారులు నోటీసులు జారీ చేసిన అందరిపైనా చర్యలు ఉంటాయా...? అనే సందేహం ప్రజల్లో రేకెత్తుతోంది. ఐదంత స్థుల భవనం ఓ బీఆర్ఎస్ నాయకునికి చెందినది కావడంతో అధికారులు కూల్చివేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అపవాదు పోవాలంటే అధికారులు నోటీసులు జారీ చేసిన వారందరిపైనా చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. లేని పక్షంలో అధికార పార్టీ నాయ కుల ఒత్తిళ్లకు తలొగ్గి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారనే అభియోగాలు మోయాల్సి ఉంటుంది. నోటీసు లు అందుకున్న వారిలో కనీసం పది మంది వరకు బడాబాబులు ఉన్నట్లు సమాచారం. వారి పైనా చర్యలు తీసుకుంటేనే అధికారుల పాత్ర పారదర్శకంగా ఉంటుందనే అభిప్రాయాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

60 మందికిపైగా నోటీసులు జారీ..

మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 42లో ఆది నుంచి వివాదం నెలకొంది. అందులో మొత్తం 102 ఎకరాల స్థలం ఉంది. అందులో కొంత మొత్తాన్ని గతంలోనే కొన్ని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అసైన్ చేసింది. మిగతా భూమిలో 28 ఎకరాలను టీఎన్‌జీఓ సభ్యులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించినట్లు చెబుతున్నారు. అదిపోను మిగతా స్థలం కాలక్రమేణ కబ్జాలకు గురవుతూనే ఉంది. కలెక్టరేట్‌ను ఆనుకొని ఉండటంతో ప్రస్తుతం ఆ భూముల ధర ఎకరాకు సుమారు రూ.4 కోట్లు ఉంటుందని అంచనా. దీంతో ఆ స్థలంలో బహుళ అంతస్థుల భవనాలు వెలిశాయి. దీంతో అక్రమ నిర్మాణాలు చేపట్టిన దాదాపు 60 మందికిపైగా రెండేళ్ల క్రితమే మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయిన కబ్జాల పర్వం ఆగకపోగా రోజు రోజుకూ విస్తరిస్తూనే ఉన్నాయి.

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం..: సతీష్, మున్సిపల్ కమిషనర్, నస్పూర్



మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 42లో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలన్నింటినీ కూల్చి వేస్తాం. ఇప్పటి వరకు 60 మందికి పైగా నోటీసులు ఇచ్చాం. వారిలో కొందరు నిర్మాణాలకు సంబంధించిన ఆధారాలు అందజేశారు. మిగతా వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. అందిన ఆధారాలను పరిశీలించడంతోపాటు అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు కొనసాగుతాయి.

ఇళ్ల కూల్చివేత కక్ష సాధింపు చర్య

మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

నస్పూర్, సెప్టెంబరు 21 : తమ పార్టీకి చెందిన నేతల ఇళ్లను కూల్చివేయడం కక్ష సాధింపులో భాగమేనని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దివాకర్ రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో అధికార యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శిస్తోందన్నారు. అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదని గుర్తుంచుకుని పనులు చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇక్కడ కబ్జాల్లో ఉన్న వారందరికి ఇళ్ల పట్టాలను ఇప్పిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే కక్ష సాధింపుతో ఇళ్లను కూల్చి వేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యవాదులం దరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. ఇన్నాళ్ళుగా ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో అలజడి, భయం దోళనలు రేకెత్తించి కాంగ్రెస్ నాయకులు సొమ్ము చేసుకోవాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఇక్కడ జరుగు తున్న సంఘటనలు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళుతామని దివాకర్‌రావు వెల్ల డించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, తగిన విధంగా గుణపాఠం చెప్పుతారన్నారు. అనంతరం బాధితుడు డికొండ అన్నయ్య కుటుంబ సభ్యులను దివాకర్‌రావు పరామర్శించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, మాజీ సర్పంచు జక్కుల రాజేశం, నాయకులు రఫీక్ ఖాన్, ఎర్రన్న, జనార్దన్, రవిగౌడ్, గుమ్మడి శ్రీనివాస్, తిప్పని తిరుపతి, హైమద్ పాల్గొన్నారు.

దళితుడిని అయినందుకే కూల్చివేశారు..

బాధితుడు డికొండ అన్నయ్య



మాట్లాడుతున్న డికొండ అన్నయ్య

నస్పూర్, సెప్టెంబరు 21: దళిత వర్గానికి చెందిన నాయకుడిని అయినందునే అధికారులు దౌర్జన్యంగా ఇంటిని కూల్చి వేశారని టీబీజీకేఎస్ మాజీ నేత, బాధితుడు డికొండ అన్నయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూమి కబ్జా చేయలేదని, పొనగంటి ప్రేమలత భర్త గోపాల్‌రావు వద్ద 2019లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. గజం పది వేల చొప్పున సర్వే నంబరు 40/2లో 350 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని పేర్కొ న్నారు. సింగరేణి ఉద్యోగం నుంచి దిగిపోయిన తర్వా త ఇంటి నిర్మాణానికి మున్సిపాలిటీకి దరఖాస్తు చేస్తే అను మతులు వచ్చినట్లు తెలిపారు. అనుమతులు ఇచ్చిన అధికారులే దౌర్జన్యంగా ఇంటిని కూల్చివేశారన్నారు. ముందస్తుగా నోటీసులు ఇవ్వకుండానే ఇంటిలోకి వచ్చి దౌర్జన్యం చేశారన్నారు. కుటుంబ సభ్యులను పోలీసులు, అధికారులు బంధించారన్నారు. కనీసం సామానులు తీసుకునేందుకు సమయం ఇవ్వలేదని ఆవేదన చెందారు. 30 తులాల బంగారం, రూ.20 లక్షల నగదు కనిపించకుండా పోయాయని, విలువైన సామగ్రి, ఫర్నిచర్ కోల్పోయామన్నారు. కొడుకు, కోడలు వైద్య విద్యకు చెందిన ధ్రువ పత్రాలు, మెడికల్ సామగ్రి అందులోనే ఉండిపోయాయన్నారు. సుమారు మూడు కోట్ల ఆస్తి నష్టం జరిగిందన్నారు. కోర్టులో కేసు, స్టే ఆర్డర్ ఉన్నా కూడా కక్ష కట్టి కూల్చివేశారన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని డికొండ అన్నయ్య తెలిపారు. సమావేశంలో డాక్టర్ డికొండ నవీన్‌కుమార్, అల్లుక్ళ రాజ్‌కుమార్, అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 21: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జన్మదినం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యేను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆయన కుమారుడు చరణ్ రావు, కోడలు శైలేఖ్య ఉన్నారు.

అక్రమ కట్టడం కూల్చివేత



బెల్లంపల్లి, సెప్టెంబరు 21: కన్నాల శివారులోని జాతీయ రహదారి పక్కన డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఎదుట ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని శనివారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు కూల్చివేశారు. నాలుగు రోజుల క్రితం రాత్రి సమయంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని నిర్మించారు. కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కట్టడాన్ని కూల్చివేశామని ఆర్‌ఐ మురళీధర్ , ఎంపీవో శ్రీనివాస్ తెలిపారు.

ఆదివాసీల బంద్ ప్రశాంతం



బెల్లంపల్లిలో ఆదివాసీ సంఘాల నాయకుల ర్యాలీ, జన్నారంలో తహసీల్దార్‌కు వినతి

బెల్లంపల్లి, సెప్టెంబరు 21: ఆదివాసీ మహిళపై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాల బంద్ ప్రశాంతంగా జరిగింది. శనివారం ఆదివాసీ సంఘాల నాయకులు కాంటా చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మద్దతు తెలిపారు. ఆదివాసీ మహిళకు అన్యాయం జరిగితే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. నిందితుడిని ఉరితీయాలని, బాధిత మహిళకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గోపాల్, భీమయ్య, రాజేష్, శ్రీహరి, రాజనర్సు, బాపు, ప్రతాప్, రాజనర్సు, మల్లేశ్వరి, విజయ పాల్గొన్నారు.

జన్నారం: బంద్‌లో భాగంగా ఆదివాసీ సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని శిక్షించాలని వినతిపత్రాలు అందించారు. నాయకులు మాట్లాడుతూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి ఉరి శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. కాళి, దర్శుపటేల్, గంగుపటేల్, సోనేరావు, లక్ష్మణ్, జంగు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

తాండూర్: ఆదివాసి మహిళపై దాడి చేసిన నిందితుడిని ఉరితీయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతి పత్రం అందించారు. కిష్టంపేట గ్రామ పంచాయతీలో అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాలని కోరారు. గడ్డం మణికుమార్, రవీందర్, సమ్మయ్య పాల్గొన్నారు.

కాసిపేట: గిరిజన మహిళపై అత్యాచారయత్నం, దాడి చేసిన నిందితుడికి ఉరి శిక్ష వేయాలని ఆదివాసీ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా దుకాణాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలను మూసివేశారు. కొండాపూర్ యాప ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఆదివాసీ గిరిజన నాయకులు తహసీల్దార్ భోజన్నకు వినతిపత్రం అందించారు. ఆడె జంగు, పెంద్రం హన్మంతు, ఆత్రం జంగు, వెంకటేష్, కుర్సెంగ తిరుపతి, కనకరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

చెన్నూరు: జైనూరులో ఆదివాసీ మహిళపై అత్యాచారయత్నం, దాడి ఘటనకు నిరసనగా ఆదివాసీ సంఘాల బంద్ సంపూర్ణంగా జరిగింది. కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ, తుడుం దెబ్బ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

భీమారం: ఆదివాసీ మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితున్ని ఉరి తీయాలని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో దుకాణాలను మూసివేయించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మల్లేష్, సమ్మయ్య, బాపు, బాపురావు, కొండయ్య భరత్, రాజేందర్ పాల్గొన్నారు.

ఈ నెల 25న అగ్నివీర్ వాయు పథకంపై అవగాహన

మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 21: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన అగ్నివీర్ వాయు పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి కటుకం అంజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత వాయు సేన అధికారులు పాల్గొని విద్యార్థులకు, యువకులకు, భారత వాయు సేనలో చేరాలనుకునే ఔత్సాహిక అభ్యర్థులకు అగ్నివీర్ పథకం గురించి వివరాలు తెలియజేస్తారని ఆయన తెలిపారు.

వందేభారత్, కేరళ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ ఇవ్వాలి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబరు 21: వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలని శనివారం ట్రస్మా సభ్యులు మంచిర్యాల రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎండి.సాదిక్ పాషా, పట్టణ కోశాధికారి మోహన్ వర్మ, రాష్ట్ర మాజీ బాధ్యులు కస్తూరి పద్మ చరణ్, కె.ప్రవీణ్‌కుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు రాపోలు విష్ణువర్దన్ రావు, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎండి.ఉస్మాన్ పాషా, జిల్లా బాధ్యులు బాల మల్లయ్య, పట్టణ కరస్పాండెంట్‌లు థామస్, అహ్మద్ పాషా, విక్రమ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా : ఎమ్మెల్యే పీఎస్సార్



బతుకమ్మ చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు బతుక చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రిటైర్డ్ కార్మికులకు తెల్లరేషన్ కార్డులు, పించన్లు, పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తానన్నారు. తాము ఎన్నో ఏండ్లుగా ఆడబిడ్డలకు చీరలు అందిస్తున్నామని, ఈ ఏడాది ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు వివరించారు. అనంతరం పీఎస్ఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అభిమానులు పూలమాలతో సత్కరించారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో పలు వార్డులకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండారి సుధాకర్, కౌన్సిలర్లు బడికె లక్ష్మీ, బొత్తు లక్ష్మీ, కుమార్, మహేష్, కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్ట యశోద, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం

మంచిర్యాల అర్బన్: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జన్మదినం సందర్భంగా పట్టణంలోని 32వ వార్డులో నాయకులు చిట్ల సత్యనారాయణ, రాళ్లబండి విజయ్‌కుమార్, జంగంపల్లి బాపన్న ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పసర్తి అశోక్, ఊడెం శ్రీనివాస్, కిషన్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

గర్మిళ్ల: మంచిర్యాల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పాత మంచిర్యాలలోని 8,9 వార్డుల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. వార్డుల్లో రక్తదానం శిబిరం నిర్వహించారు. నాయకులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

హాజీపూర్: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు జన్మదిన దిన వేడుకలను ముల్కల్లలో నిర్వహించారు. కేక్ కట్ చేశారు. గోనె సతీష్‌రావు, గడ్డం కుమార్‌యాదవ్, పత్తిపాక రాజయ్య, రమేష్, సురేందర్, పాల్గొన్నారు.

దండేపల్లి: ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ నిర్వాహకుడు కంటి వైద్య నిపుణులు డాక్టర్ గుమ్మడి కిరణ్ 300 మందికి పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో కేక్‌లు కట్ చేశారు.

లక్షెట్టిపేటరూరల్: పట్టణంలోని విశ్రాంతి భవనం ఆవరణలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఎండీ ఆరీఫ్, పింగళి రమేష్, అశోక్‌కుమార్, నాగభూషణం, తిరుపతి పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి
7లో..
కార్మికుల మరణాలను గని ప్రమాదాలుగా గుర్తించాలి

అటవీ ఉద్యోగుల జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం



రన్నింగ్ పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 21 : అటవీ ఉద్యోగుల కాళేశ్వరం జోనల్ స్థాయి క్రీడలు శనివారం ప్రగతి మైదానంలో ప్రారంభమయ్యాయి. కబడ్డీ, టగ్‌ఆఫ్ వార్, క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించనున్నారు. ఆదివారం సైతం క్రీడలు కొనసాగుతాయి. జోన్ పరిధిలోని భూపాలపల్లి, ములుగు, కుమరంభీంఆసిఫాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఇందులో పాల్గొంటున్నారు.

క్రీడల్లో రాణించాలి



బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

గర్మిళ్ల, సెప్టెంబరు 21: క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. శనివారం మంచిర్యాల క్లబ్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. డీఈవో యాదయ్య, జిల్లాయువజన క్రీడాధికారి రాజ్‌వీరు, క్లబ్ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావు, ఎస్‌జీఎఫ్ సెక్రెటరి రాజా, బాబురావు, అసోసియేషన్ నాయకులు సుధాకర్, మీనారెడ్డి, రమేష్‌రెడ్డి, కృష్ణ, రాజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు కుమ్మరికుంట హద్దుల నిర్ణయం

17 మందికి నోటీసులు జారీ

చెన్నూరు, సెప్టెంబరు 21: కుమ్మరికుంట చెరువు హద్దుల నిర్ణయించేందుకు శనివారం చెరువు చుట్టుపక్కల భూమి, ఇంటినిర్మాణ దారులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. సర్వే నంబరు 971లో 16.24 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉండగా కొన్నాళ్లుగా ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం చెరువు హద్దులను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఈ భూమిలో ఇప్పటికే పలు ఇండ్ల నిర్మాణాలు వెలువగా ప్రస్తుతం చెరువు మూడు ఎకరాలకే పరిమితమైంది. మిగితా 13 ఎకరాల భూమి ఆక్రమణపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. చెరువుల హద్దులను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు 17 మందికి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 23న చెరువు హద్దులను నిర్ణయించేందుకు పట్టాదారులు డాక్యుమెంట్లతో హాజరు కావాలని తహసీల్దార్ మల్లికార్జున్ కోరారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

జన్నారం, సెప్టెంబరు 21: మండలంలో అక్రమ కట్టడాలను గుర్తించి కూల్చివేయాలని చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేసి అక్రమ కట్టడాలను యథేచ్ఛగా నిర్మించారని తెలిపారు. వెంటనే వాటిని గుర్తించి కూల్చివేయాలని డిమాండ్ చేశారు. కమిటీ చైర్మన్ కమ్మల విజయ్ ధర్మ, నాయకులు ఎంబడి సత్యం, ప్రభంజనం, దాసరి తిరుపతి, మామిడి విజయ్, శనిగారపు మహేష్, సృజన్, ఇజాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీ పిల్లలమర్రి వీరమల్లు తండ్రి: శివరాజం, వృత్తి: బిజినెస్, నివాసం: గౌతమి నగర్, మంచిర్యాల జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, సబ్ జిల్లా లక్షెట్టిపేట, రెవెన్యూ జిల్లా మంచిర్యాల,రెవెన్యూ మండలం లక్షెట్టిపేట, గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ గ్రామం గుల్లకోట, కోడ్ నెం. 1932019కు చెందిన నివేశన స్థలం సర్వే నం. 195/A ప్లాట్ నెం. 38, విస్తీర్ణం 200చ.గ. (రెండు వందల చదరపు గజాలు) లేదా 167.38 చదరపు మీటర్లు దస్తావేజు ప్రకారం సర్వే నెం. 195/ఈ గా కలదు. దీనికి గల పూర్తి హద్దులు: తూర్పు: 25ఫీట్ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 36, ఉత్తరం: ప్లాట్ నెం. 34, దక్షిణము: ప్లాట్ నెం. 32 పై స్థిరాస్థికి పిల్లలమర్రి వీరమల్లు పూర్తి హక్కుదారులుగా ఉండి నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి మంచిర్యాల వారి వద్ద తనఖా పెట్టుచున్నారు కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు గాని అభ్యంతరాలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు సం/- నోముల రాజ్‌కుమార్, అడ్వకేట్
రూం నెం. 15, కోర్టు కాంప్లెక్స్, మంచిర్యాల.
సెల్ : 98492 14324

నేడే గొప్ప ప్రారంభం
అందరూ ఆహ్వానితులే
వైద్యరంగానికి అభివృద్ధిలో హైదరాబాద్ లాంటి
పెద్ద నగరాలలో లభించే స్కానింగ్ వైద్య సదుపాయాలు
అన్ని రకములవి తక్కువ ధరలతో అన్ని వసతులతో
మన మంచిర్యాలలో
నేడు తేది: 22-09-2024 ఆదివారం
రోజున ఉ॥ 10-45 ని॥లకు
VISION feto care scan centre
Seeing life, before it arrives
విజన్ ఫిటోకేర్ స్కాన్ సెంటర్
బెల్లంపల్లి చౌరస్తా, మంచిర్యాల
ప్రారంభోత్సవం జరుపబడును. సెల్: 8977030108
మా ఆహ్వానాన్ని మన్నించి ఈ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న గౌరవ అతిథులకు,
పురప్రముఖులకు, బంధుమిత్రులకు స్వాగతం - సుస్వాగతం
ఆహ్వానించువారు:
విజన్ ఫిటోకేర్ స్కాన్ సెంటర్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

VEHICLE FOR SALE
★ AS ON WHERE CONDITION. MAHINDRA ALFA LC PLUS DIESEL BS6. TS 19TA4971, FOR SALE. AT MANCHERIAL. INDUSIND BANK LTD- MANCHERIAL. 9985365638
AJK-15945

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147